# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 9 ఏప్రిల్ 2024 | పేజీలు : 8







### కాంగ్రెస్‌ను ఓడించేందుకు

# బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు

▶▶ పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నుంచి 50వేల మెజారిటీ అందించాలి

▶▶ నేను ఎక్కడ ఉన్నా.. నా గుండె చప్పుడు కొడంగల్ మాత్రమే ▶▶ ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి



కొడంగల్‌లో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 8):

కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కు ట్రలు చేస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం సొంత నియోజకవర్గం వికారాబాద్ జిల్లా కొడం గల్‌లోని తన నివాసంలో రాబోయే పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని మిగతా 3లో

### ఉపవాస దీక్షలతో

# ఇఫ్తార్ విందులు

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్08):రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు పూనీ ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. జల్ పల్లి మున్సిపాలిటీ,జల్ పల్లి గ్రామంలో సౌద్ పటేల్ నివాసంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సయీద్ పటేల్ సోమవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లు అందజేసి ఉపవాస దీక్షలను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు లోకకళ్యాణార్థం అత్యంత భక్తి శ్రద్ధలతో నెల రోజులు కటోర ఉపవాస దీక్షలు పాటిస్తారన్నారు. సమాజంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని అల్లాని వేడుకుంటారని తెలిపారు. నెల రోజుల ఉపవాస దీక్షలో అనేక సత్ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి,ఎస్.కె అఫ్జల్, కౌన్సిలర్ పల్లపు శంకర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్,నాగేష్ ముదిరాజ్,సూర్ రెడ్డి సత్తిరెడ్డి,బిఆర్ఎస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజలా అర్జున్,మన్నన్ భాయ్, అబ్బాస్,నజీబ్,సైఫ్ పటేల్, సౌద్ పటేల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కల్గించరాదు

రాష్ట్ర రవాణా, రోడ్లు, భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారి విజయేంద్ర బోయ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్08) : తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్దంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారిగా నియమితులైన విజయేంద్ర బోయ అధికారులకు సూచించారు. మిగతా 2లో

## నాలా మాయం... బంగ్లా ప్రత్యక్షం

- భవిష్యత్తులో ముంపుబారిన పడనున్న అనేక కాలనీలు
- ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల ఉదాసీనత - నాలాపై నిర్మించిన భవనంను కూల్చివేయాలని కోరుతున్న స్థానికులు
- త్వరలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా : నాగార్జున్ రెడ్డి



3 లో

## దేశభద్రత బీజేపీతోనే సాధ్యం

▶▶ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటే ▶▶ 2028లో తెలంగాణ అసెంబ్లీపై బిజెపి జెండా ఎగరడం ఖాయం... కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ▶▶ తెలంగాణలో మోడీ వేవ్ వచ్చింది

▶▶ 3 లక్షల మెజారిటీతో చేవెళ్ల పార్లమెంట్ గెలుస్తున్నాం భీమా వ్యక్తం చేసిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్ :గత తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు దేశ రక్షణ అభివృఎద్ధి చూసి మరోసారి నరేంద్ర మోడీని భారత ప్రధానిగా చేయడం తధ్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని జె పి ఎల్ కన్వెన్షన్ హాల్లో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ లెవెల్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే గుర్తింపు పొందిన దేశంగా అవతరించి దన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందన్నారు ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమాయక ప్రజలను మభ్యపెట్టి 6 గ్యారంటీ ల పేరుతో అబద్ధాలు చెప్పి అధికారం చేపట్టి 100 రోజులైనా ఏ ఒక గ్యారెంటీని నెరవేర్చలేని అసమర్ధత పాలన చేస్తుందన్నారు తెలంగాణ రాష్ట్రంలో మిగతా 2లో

# తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కల్గించరాదు



**మొదటిపేజీ తరువాయి...** సోమవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారి విజయేంద్ర బోయ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ లతో కలిసి తాగునీటి సరఫరాపై జడ్పి సీఈవో, డిపిఓ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విజయేంద్ర బోయ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉందని తెలిపారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారనే మాటకు అస్కారం లేకుండా బాధ్యతాయుతంగా, అంకిత భావంతో ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించాలని సూచించారు. అవసరమైన చోట నీటి రవాణా కోసం ట్యాంకర్లను వినియోగించాలని తెలిపారు. జిల్లాలోని మండలాల పరిధిలో గల నివాస ప్రాంతాలకు సరిపడా నీటి నిలువలు అందుబాటులో ఉన్నాయా లేదా అన్న అంశం మీ అందరికి అవగాహన ఉండాలని, అవగాహన ఉంటే సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించడాని వీలవుతుందన్నారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, ఎక్కడైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దాలని, తాగునీటి వ్యవస్థకు ఇబ్బంది తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో నిర్ణీత పరిమాణంలో నీటి సరఫరా జరుగుతోందా లేదా అన్నది మండల అధికారులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు సరి చూసుకోవాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రస్తుత వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య రాకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు.

★హెల్ప్ డెస్క్ కంట్రోల్ నంబర్ 08416-242136.....త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా కలెక్టరేట్లో త్రాగునీటి కోసం హెల్ప్ డెస్క్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రారంభించారు.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో, మున్సిపల్ పరిధిలో ప్రతి ఒక్కరి త్రాగునీటి సమస్యను తెలుసుకునేందుకు వీలుగా 08416-242136 టోల్ ఫ్రీ నంబర్ హెల్ప్ డెస్క్ కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకై జిల్లా అధికారులను మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు, గ్రామాలలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని నివాస ప్రాంతాలలో నీటి కొరతను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లకై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతేకాకుండా ఎక్కడ నీటి సరఫరాకు ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నామని, అవసరమైన చోట బోరు మోటార్లు, చేతి పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపిస్తామని అన్నారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ నారాయణ అమిత్ నారాయణ్ , మిషన్ భగీరథ ఎస్ఈ ఆంజనేయులు, జెడ్పి సీఈఓ సుధీర్, డిపిఓ జయసుధ, డివిజనల్ పంచాయతీ అధికారులు సంధ్యారాణి, శంకర్ నాయక్, మిషన్ భగీరథ డిఇ లు సుబ్రహ్మణ్యం, రత్న ప్రసాద్, శశాంక్ మిశ్రా , మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్ , వెంకటయ్య, బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభద్రత బీజేపీతోనే సాధ్యం




**మొదటిపేజీ తరువాయి...** నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన పాలన అందించాలంటే రాబోయే 2028వ సంవత్సరంలో తెలంగాణ అసెంబ్లీ పై బిజెపి జెండా రెపరెపలాడి రాష్ట్రంలో అధికారం చేపట్టడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు వేరు కాదని అవి రెండు ఒకటే అని ఏ పార్టీకి ఓటు వేసిన రాష్ట్రానికి గాని దేశానికి గాని ఒరిగేది ఏమీ లేదని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయిందని తెలిపారు దేశ ప్రజలు మొత్తం నరేంద్ర మోడీ వైపు చూస్తున్నారని వచ్చే లోకసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి జూన్ 8న మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం తథ్యమన్నారు గత పార్లమెంట్ ఎన్నికల్లో త్రిపుల్ తలాక్ ఆర్టికల్ 370 నీ రద్దు చేస్తామని ఎన్నికలు హామీ ఇచ్చినా నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత వాటిని నెరవేర్చారని గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రం నుండి 17 మంది ఎంపీలను గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి కానుక గాంధీ ఇంచేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని ఆయన సూచించారు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆయన కోరారు విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు టిఆర్ఎస్ పార్టీ తరఫున ఎంపీగా ఉన్న రంజిత్ రెడ్డి దోపిడీ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాడని ఆయన కోళ్ల దాన కోడిగుడ్ల వ్యాపారంలో దోపిడీ చేస్తున్నారని విమర్శించారు గత ఐదు సంవత్సరాల క్రితం నేను ఎంపీగా ఉండి హైదరాబాద్ బీజాపూర్ హైవే నిధులు సాంక్షన్ చేయిస్తే ఇంతవరకు పనులు చేపట్టలేని అసమర్ధుడు రంజిత్ రెడ్డి అని ఆయన విమర్శించారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి దోపిడీకి పాల్పడతాడు అన్నారు బంజారాహిల్స్ లో హనుమాన్ టెంపుల్ ను కూల్చి అపార్ట్మెంట్లు కడుతున్నాడని ఇంత నీచ నికృష్టమైన రాజకీయాలు చేస్తున్న రంజిత్ రెడ్డికి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని నాయనా అన్నారు ఎప్పుడూ రాష్ట్రంలో మోడీ వేవ్ మొదలైంది 3 లక్షల మెజారిటీతో చేవెళ్ల పాలరమేంట్ స్థానాన్ని గెలవబోతున్నామని ఆయన అన్నారు చిన్నపిల్లలు ఆడుకునే వస్తువుల దగ్గర నుండి మొదలుపెడితే చంద్రయాన్ అంతరిక్షంలోకి తీసుకువెళ్లే వస్తువుల వరకు మనదేశంలోనే తయారు చేసే దేశంగా ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా తయారు చేసిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు తెలంగాణలో ఉన్న 17 స్థానాలను గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా అందించాలని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవి రెడ్డి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తోకల శ్రీనివాస్ రెడ్డి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి నరసింహారెడ్డి రవి కుమార్ యాదవ్ అంజన్ కుమార్ యాదవ్ రాములు యాదవ్ ఎస్సీ సెల్ మోర్చా అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మొయినాబాద్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఉపాధ్యక్షులు యాదయ్య యాదవ్ బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆద్వర్యంలో ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్ల పంపిణీ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08) : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వ ర్యంలోఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి సహ కారంతో సోమవారం మండల పరిదిలోని ఖానాపూర్, చుక్కపూర్, తలకొండపల్లి, పడకల్, చంద్రధన, వెల్జాల్, రాంపూర్, గట్టిప్పలపల్లి, వెంకట్రావు పేట్, గ్రామాలలో ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్ధనలతో అల్లా అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరారు. రంజాన్ పండుగ అందరికి సంతోషాన్ని అందించాలని మనసారా కాంక్షిస్తూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, మల్లేష్, విజయ్, భరత్, కిషన్, మోహన్ రెడ్డి, శ్రావణ్ కుమార్, ప్రవీణ్, వెంకటేష్, కాకి శివ, కళ్యాణ్, తిరుపతి, గౌస్, యాదయ్య, మహేష్, షరీఫ్, వాజీద్, సలీం పాల్గొన్నారు.



## చేవెళ్లలో కొండా విజయం ఖాయం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 8) ః రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఘనవిజయం సాధిస్తారని బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నితీష్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలో విలేకర్లతో మాట్లాడుతూ.... గత 60ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని ఎనోన అభివృద్ధి పనులు బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో చేసి చూపించిందన్నారు. 3వసారి మోడీ గెలిస్తే దేశాన్ని ప్రపంచంలో అత్యున్నత స్థానానికి చేరుస్తారన్నారు. 370 ఆర్టికల్ రద్దు, హిందువుల కళ రామమందిర్ లాంటి గొప్ప కార్యక్రమాలు చేశారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తేనే దశం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి బీజేపీ కార్యకర్త నిర్విరామంగా పనిచేయాలన్నారు. బీజేపీ పథకాలు ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఈసారి చేవెళ్ల పార్లమెంట్‌లోని ఓట్లు దేశద్రోహులకు కాకుండా దేశ సంరక్షకులకు వేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీజేపీ కోకన్వీనర్ సింగపురం రమేష్, దళితమోర్చా మండల అధ్యక్షులు ఎర్రవల్లి ఆశోక్, ఓబీసీసెల్ మండల ఉపాధ్యక్షులు గణేష్, బీజేవైఎం నాయకులు ఉన్నారు.

## ఎల్బీనగర్‌లో మార్నింగ్ వాక్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాంగెస్ పారీగ్యారెంటీ ఇచ్చిం దంటే పక్కా అమలు చేస్తుందని, కానీ మోడీ గ్యారెంటీ అంటే మరోసారి ప్రజలను మోసం చేయడం గ్యారెంటీ అని టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి నియోజకవర్గం ఎపి అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డితో కలిసి మధు యాష్కి గౌడ్ సోమవారం ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్

## శాంతినగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08) : శాంతినగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కాలనీ నూతన కమిటీ సభ్యులు పని చేస్తారని నూతన అధ్యక్షులు సి.భాస్కర్ అన్నారు. సోమవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ కార్యదర్శి అనంతరాజు, కోశాధికారి దినేష్ కుమార్, కాలనీ ఫౌండర్ వెంకటేష్, సభ్యులు మహేందర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ.. కాలనీలో ఎలాంటి సమస్య వచ్చినా కమిటీకి తెలియజేయాలని, వాటిని పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# నాలా మాయం... బంగ్లా ప్రత్యక్షం

● భవిష్యత్తులో ముంపుభారిన పడనున్న అనేక కాలనీలు
● ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల ఉదాసీనత
● నాలాపై నిర్మించిన భవనంను కూల్చివేయాలని కోరుతున్న స్థానికులు
● త్వరలో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తా : నాగార్జున్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( ఏప్రిల్,08): మేడ్చల్ పట్టణంలో రైల్వేవంతెన దిగిన వెంటనే వచ్చే రెండో కల్వర్టు వద్ద నాలాపైనే బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ పట్టణ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ భారీ వాణిజ్య భవన నిర్మాణం జరుగుతోంది. ఎగువ ప్రాంతంలోభారీ వర్షాలు కురుస్తుండడంతో వర్షపు నీటివెళ్లేందుకు ఆర్ అండ్ బీ శాఖ అక్కడ పెద్ద కల్వర్టును గతంలో నిర్మించింది. అయితే భవనాన్ని నిర్మిస్తున్న యజమాని రాజకీయ పలుకుబడి కలిగి ఉండడంతో సదర్ నిర్మాణాన్ని కూల్చివేయడానికి పురపాలక సంఘం అధికారులు వెనుకడుగు వేస్తున్నారు. ఫిర్యాదునుగా భావించిన సదరు భవన నిర్మాణదారుడు సుమారు ఆ భవన నిర్మాణంను 90 శాతం పూర్తి చేశారు. ఈ భవన నిర్మాణంకు ప్రస్తుతం పురపాలక సంఘం నుంచి ఎలాంటి అనుమతి లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయినా కూడా భవన నిర్మాణంను పూర్తి చేశారు.

వర్షపు నీటి నాలాను పూర్తిగా దారి మళ్లించి భారీ వాణిజ్య భవనంను నిర్మించడంతో ఎగువన ఉన్న పలు కాలనీలకు భారీ వర్షాలు కురిసే సమయంలో ఎగువన ఉన్న కాలనీలు నీట మునిగే ప్రమాదం పొంచి ఉంది. మొత్తంగా అక్కడ వర్షపు నీరు నాలా మయమై కేవలం కల్వర్టు మాత్రమే మిగిలింది. ఏకంగా నాలాలను మాయం చేస్తున్నా రెవెన్యూ యంత్రాంగం స్పందించకుండా ఉండడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. మొదట చిన్నచిన్నగా కబ్జాలను ప్రారంభించి ఆ తరువాత భవనాలను నిర్మిస్తున్నారు. మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రికి సమీపంలో వర్షపు నీటి నాలాను మాయం చేసి మేడ్చల్ ప్రాంతం వ్యాపారపరంగా... వాణిజ్యం పరంగా పెట్టింది పేరు. ఈ ప్రాంతంతో పాటు మేడ్చల్ మండలం శరవేగంగా అభివృద్ధి చెందింది. మేడ్చల్ పట్టణం దినదినాభివృద్ధి చెందుతూ నలుదిక్కులా విస్తరిస్తోంది. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు సైతం నాలాలకు తక్కువ మించి లేవు. ఈ పట్టణంలో అనుమతి తీసుకొన్న భవనాల నిర్మాణం అరుదుగా తీసుకుని నేనెప్పుడో తీసుకున్న అని గొప్పలు చెప్పుకోవడం ఉంది తప్ప అనుమతులు మాత్రం లేవు. అత్యధికంగా అనుమతి లేకుండానే బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలను నిర్మాణదారులు, బిల్డర్లు నిర్మిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు, పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో వర్షపు నీరు, నాలాలపై నిర్మాణాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నాలాలను పరిరక్షించాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖ.. అనుమతి లేని నిర్మాణాలను అడ్డుకోవాల్సిన సంబంధిత శాఖ అధికారులు ప్రేక్షకపాత్రకు పరిమితమయ్యారు.

### అనుమతి ఎవరిచ్చారు : నాగార్జున రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు



పురపాలక సంఘం అధికారులకు చిన్న చిన్న నిర్మాణాలను కూల్చివేయడంలో ఉన్న శ్రద్ధ పురపాలక సంఘం అధికారులకు లేదా అని మేడ్చల్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నాగార్జున రెడ్డి ప్రశ్నించారు. నాలా స్థలంలో కబ్జా చేసి భారీ అక్రమ నిర్మాణాలను చేపట్టిన నాయకుని పై చర్యలు తీసుకోకుంటే జిల్లా స్థాయి ఉన్నతాధికాలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తాను.

నిర్మించిన వాణిజ్య భవనం పట్టాభూమిలో ఉన్నా వర్షపు నీటి ప్రవాహంకు అడ్డంకులు సృష్టించే అధికారం భూయజమానికి ఉండదని చట్టం చెబుతోంది. అయితే ఈ చట్టంను అమలు చేయాల్సిన రెవెన్యూ అధికారులు ఎక్కడికక్కడ వర్షపు నీటి నాలాలు కళ్ల ముందే మాయం అవుతున్నా వర్షపు నీటి నాలాలను పరిరక్షించకపోతే మేడ్చల్ పట్టణంలోని నాలాల ఎగువ భాగంలో ఉన్న కాలనీలకు వరద ముప్పు తప్పదనే ఆందోళన పట్టణ వాసులు వ్యక్తం చేస్తున్నారు.



అక్రమ నిర్మాణదారుడు చెరువుకొమ్ము శేఖర్ గౌడ్





# కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు

*మొదటిపేజీ తరువాయి...*

వివిధ మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డికి కొడంగల్ నుంచి 50 వేల మెజారిటీని అందించాలని పిలుపునిచ్చారు. నేను ఎక్కడ ఉన్నా...నా గుండె చప్పుడు కొడంగల్ మాత్రమేనని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి అరవై ఏళ్ల క్రితం అచ్చుతారెడ్డి గెలిచి మంత్రి అయ్యారని, ఆ తర్వాత ఈ ప్రాంతం నుంచి మంత్రిగా ఎవరికీ అవకాశం రాలేదన్నారు. ప్రస్తుతం కొడంగల్ నుంచి గెలుపొందిన తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సోనియమ్మ అవకాశం కల్పించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో కొడంగల్ నియోజకవర్గానికి మెడికల్, ఇంజనీరింగ్, వెటర్నిరీ, నర్సింగ్, జూనియర్, డిగ్రీ కళాశాలలు మంజూర్ చేయడం జరిగిందన్నారు. వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని తండాలకు రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. రూ.4 వేల కోట్లతో నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తెచ్చుకున్నామని, కాంగ్రెస్ పార్టీని ఓడించి రేవంత్‌రెడ్డిని దెబ్బతీసేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. జాతీయ ఉపాధ్యక్ష పదవీ తెచ్చుకున్న డీకే.అరుణ పాలమూర్ ఎత్తిపోతలకు జాతీయ హోదా ఎందుకు తేలేకపోయారని ప్రశ్నించారు. కొడంగల్‌ను అభివృద్ధి చేయకుండా డీకే.అరుణ కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఆడ బిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీని ఓడించాలా అని ప్రశ్నించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్‌లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇచ్చిందా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. ఓట్ల కోసం కులమతాల మధ్య గొడవలు పెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. పదేండ్లు ప్రధానిగా ఉన్న నరేంద్రమోదీ ఈ ప్రాంతానికి ఏం చేశారని, తిరిగి ఓటేస్తే చంద్రమండలానికి రాజు అవుతారా అన్నారు. రేవంత్‌రెడ్డిని దెబ్బ తీసేందుకు తెరచాటున గూడుపుఠాని చేస్తున్నారని, మనల్ని దెబ్బ తీసేందుకు పన్నాగాలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇది రేవంత్‌రెడ్డిని దెబ్బ తీయడం కాదు..కొడంగల్ అభివృద్ధిని దెబ్బతీయడమేనన్నారు. కొడంగల్ ప్రాంతాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి పర్చుతూ దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సమావేశంలో ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి, పార్టీ పరిశీలకులు సంపత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏ.తిరుపతిరెడ్డి, ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాండూరులోని ఈవిఎం స్ట్రాంగ్ రూంల దగ్గర భారీ బందోబస్తు

● తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08): పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నిమిత్తం తాండూరులో భద్రపరిచిన ఈవిఎం యంత్రాల కాపలా నిమిత్తం భారీ బందోబస్తు కల్పించినట్లు తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని సైంట్ మర్క్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో ఈవిఎం యంత్రాలను భద్రపరిచినట్లు ఆయన వెల్లడించారు. ఇందుకు గాను వన్ ప్లస్ ఫోర్ పార మిలిటరీ బృందంను బందోబస్తుగా ఏర్పాటు చేసినట్లు,అలాగే సీసీ కెమెరాల నిఘా కూడా పెట్టినట్లు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి తెలిపారు.

## కొనసాగుతున్న శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

### మోహిని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ వేంకటేశ్వరస్వామి



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 8): పేదల తిరుపతిగా పేరొందిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి 44వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ వేంకటేశ్వరస్వామి మోహిని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు స్వామివారిని మాడ వీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శనం కల్పించారు. కొడంగల్ పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఈ అవతారపు మూలాలు క్షీర సాగరమథనంలోనే కనిపిస్తాయని, రాక్షసులకు అమృ తం దక్కకుండా వారి దృష్టిని మరల్చేందుకు విష్ణుమూర్తి దాల్చిన రూపమే మోహిని అవతారం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.

## తాండూరు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పైలెట్

● ప్రతిఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి
● రోహిత్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08): ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని,నూతన సంవత్సరం అందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీక్రోధినామ తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతిఒక్కరి జీవితం కొత్త ఆశలు,ఆశయాలు,ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆయన పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీలో పోస్టుల భర్తీకి 10న ఇంటర్వ్యూలు

### మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: రఘు నాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( ఏప్రిల్,08):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అధ్యక్షతన గల జిల్లా స్థాయి కమిటీ ద్వారా, జిల్లాలోని కుత్బుల్లాపూర్ లోని నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలో కింద పేర్కొన్న వివిధ పోస్టులకు గౌరవ వేతనం ఆధారంగా వైద్య ఆరోగ్య శాఖ దరఖాస్తులను స్వీకరిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామి పేర్కొన్నారు.వీటి వివరాలను మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా అధికారిక వెబ్‌సైట్ (https://medchal-malkajgiri.telangana.gov.in/)లో ఉన్నాయి. అభ్యర్థులు అవసరమైన సర్టిఫికెట్ల కాపీలను జతచేసి ఈ నెల10న,ఉ: 11గంటలకు కలెక్టరేట్ లోని డి.ఎం.హెచ్.వో కార్యాలయంలో ఇంటర్వ్యూ కు హాజర్ కావాలని డా: టి. రఘునాథ్ స్వామి సూచించారు. ఇందులో, ట్యూటర్ పోస్టులు – 7, సీనియర్ రెసిడెంట్లు – 22 లకు ఇంటర్వ్యూలు తీసుకోనున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామి ఒక ప్రకటలో తెలిపారు.

# ఘనంగా ఉగాది పండగను జరుపుకున్న విశ్వకర్మలు

## సమాజంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలి : విశ్వకర్మ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల నరసింహ చారి



మొయినాబాద్ మేజర్ న్యూస్ :సమాజంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ఒక్క కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతి ఒక్కరూ కలిగి ఉన్నప్పుడే సమాజం శాంతియుతంగా ఉంటుందని విశ్వకర్మ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ చారి అన్నారు సోమవారం ఉగాది పండుగకు ఒక రోజు ముందు విశ్వకర్మలు జరుపుకునే ఉగాది పండగ ఉత్సవాలను వారు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా నరసింహ చారి మాట్లాడుతూ అందరూ కులమతాలకు అతిథంగా పార్టీలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి జీవించినప్పుడే సమాజంలో శాంతిభద్రతలు ఉంటాయని అన్నారు ఏ కులస్తులైనా ఏ మతస్తులైనా ఒకరి సాంప్రదాయాలను ఒకరు గౌరవిస్తూ జరుపుకునే ప్రతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన అన్నారు చిన్నతనం నుండే పిల్లలకు మన సాంప్రదాయాలను అలవర్చాలని ఆయన సూచించారు ఈ సంవత్సరం వర్షాలు బాగానే పడతాయని పంటలు కూడా సమృాఎద్ధిగా పండి రైతుల ముఖంలో ఆనందం వేళ్ళు విరుస్తుందని ఆయన పేర్కొన్నారు ప్రతి సంవత్సరం నిర్వహించే విశ్వకర్మల ఉగాది పచ్చడి సుమారు 30 సంవత్సరాల నుంచి జరుపుతున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు వడ్ల రవికుమార్ చారి విశ్వకర్మ సోదరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతానాలను వెంటనే విడుదల చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అర గళ్ళ కుమార్

కందుకూరు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 08): జాతీయ ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలకు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగళ్ళ కుమార్ డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల ఫెండింగ్ వేతనాలు చెల్లించాలని సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో సరితకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా కుమార్ మాట్లాడుతూ... ఉపాధి హామీ కూలీలకు రోజుకు 6 వందల రూపాయల వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. ఎండల తీవ్రత పెరగడంతో పనివద్ద తాగేనీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టెంట్లు అందుబాటులో ఉండడం లేనదన్నారు. పని చేసిన కూలీలకు ప్లే స్లిప్‌లు కూడా ఇవ్వడం లేదని, ప్రతి వారం పేస్లిప్‌లు ఇచ్చి వారం డబ్బులు అకౌంట్ జమ చేయాలని డిమాండ్ చేశారు. రెండు నెలలుగా కూలీ డబ్బులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతి కూలీకి 200 రోజులు పని కల్పించాలని, కొలతలో సంబంధం లేకుండా 600 వందల రూపాయలు కూలి ఇవ్వాలన్నారు. రెండు పూటలా ఫోటో



విధానాన్ని రద్దు చేసి, గతంలో ఉన్నట్లుగా మేట్‌లను కొసాగించాలన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం పూటనే పని కల్పించాలని, దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మండల కమిటి సభ్యులు రాయికంటి శేఖర్,గాదె సత్తయ్య, కే.భూమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను సకాలంలోచెల్లించండి 5 శాతం రాయితీ పొందండి : మున్సిపాలిటీ కమిషనర్ ఎన్. వసంత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 8)ఆమనగల్లు మున్సిపాలిటీ లోని ప్రజలందరూ 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి ఐదు శాతం రాయితీ పొందాలని ఆమనగల్లు మున్సిపాలిటీ కమిషనర్ ఎన్. వసంత తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఒక్కరూ ఆస్తి పన్నును చెల్లించి మున్సిపాలిటీ అభివృాఎద్ధికి సహకరించాలని కోరారు. ఏప్రిల్ 30వ తేదీలోగా ఆస్తిపన్ను చెల్లించి ఐదు శాతం రాయితీ పొందాలని పట్టణ ప్రజలకు సూచించారు.తాగునీటి ఎద్దడి నివారణకు కృాషి ఆమనగల్ మున్సిపాలిటీ లోని 15 వార్డులలో ప్రస్తుత వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ ఎన్. వసంత తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఉత్తర్వుల మేరకు వేసవికాలంలో ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నీటి ఎద్దడి నివారణకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏ వార్డులో.. కాలనీలో నైనా నీటి ఎద్దడి ఏర్పడితే మున్సిపాలిటీ సెల్ నెంబర్ 9440848425 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందిన వెంటనే సమస్య పరిష్కారాన్ని కృాఎషి చేస్తామన్నారు. ఎండల తీవ్రతర దృాఎశ్య నీటిని పొదుపుగా వాడుకోవాలని ఎవరైనా రోడ్లపైకి నీటిని వదిలితే మున్సిపల్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ వసంత హెచ్చరించారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

### -మెడికల్ కళాశాల డీన్ డా.పి.వి సత్యనారాయణ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 8) : ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల డీన్ డా.పి.వి సత్యనారాయణ అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 76వ వార్షికోత్సవం సందర్భంగా చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2024 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం థీమ్ నా ఆరోగ్యం- నా హక్కు అని ఎంచుకుందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు స్వచ్ఛమైన తాగునీరు. స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రస్తుత వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున ఎండబారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రిలో అన్ని వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.రామకృష్ణరెడ్డి, హెచ్‌వోడి డా.రాజేశ్వర్‌రావు, డాక్టర్లు ప్రియాంక, బ్రహ్మాచారి తదితరులు ఉన్నారు.

# సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాన్ని పరిశీలించిన స్పెషల్ కమిషనర్ షఫీఉల్లా



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను స్వచ్ఛ భారత్ మిషన రూరల్ డెవలెప్‌మెంట్ శాఖ ప్రత్యేక కమిషనర్ బీ.షఫీఉల్లా పర్యవేక్షించారు. అనంతరం తడి పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తడి పొడి చెత్తను వేరు చేసే కేంద్రాలను గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బీఎం డైరెక్టర్ సురేష్, ఎన్ఆర్ఇజీఎస్ శాఖ రీజనల్ డైరెక్టర్ కొండలరావు, నార్సింగి మున్సిపాలిటీ అధికారులు లచ్చిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీకే ట్రాన్స్‌పోర్ట్ అండ్ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08) : గండిపేట్ మండలం నార్సింగి గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ముస్లిం సోదరులకు పీవీకే ట్రాన్స్‌పోర్ట్ అండ్ రియల్ ఎస్టేట్ పత్తి విశాల్‌కుమార్, రాజా సుమన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఆ అల్లాను స్మరిస్తారన్నారు. అలాంటి పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం సోదర భావంతో విందును చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రోగులకు పండ్లను పంపిణీ చేసిన జనసేన నాయకుడు మనీష్‌గౌడ్, బీజేపీ నాయకుడు గోపాల్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08) : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కేకేనగర్ ఫేస్ 2 లో ఉన్న బాలాజీ ఆసుపత్రిలో రోగులకు జనసేన నాయకుడు మనీష్‌గౌడ్, బీజేపీ సీనియర్ నాయకుడు గోపాల్, రవికుమార్‌లు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన నాయకుడు పవన్ కల్యాణ్ చేసే సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వెల్లడించారు.

# ఒపెన్ పదవ, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**● వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఏఫ్రిల్08): ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,...

పరీక్షలల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సజావుగా నిర్వహించాలన్నారు. ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుండి ప్రారంభమై మే 2వ తేదీ వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, అదేవిధంగా 2:30 నుండి 5:30 వరకు రెండు దఫాలుగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి వికారాబాద్లో 2, తాండూర్లో 2 పరీక్ష కేంద్రాల్లో 691 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు అదేవిధంగా ఇంటర్ పరీక్షలకు వికారాబాద్లో 3, తాండూరులో 2 పరీక్ష కేంద్రాల్లో 1,095 మంది పరీక్షలకు హాజరు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష సమయాలను బట్టి విద్యార్థుల సౌకర్యార్థం బస్సులను నడిపించాలని సంబంధిత అధికారులు ఆయన ఆదేశించారు. పరీక్షలను అధికారులందరు సమన్వయంతో పనిచేసి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఈఓ రేణుకాదేవి, డిఎంహెచ్ఓ పాల్వన్ కుమార్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కె.రామ్ రెడ్డి, విద్యుత్ శాఖ డిఈ సత్యనారాయణ, డిప్యూటీ పోస్ట్ మాస్టర్ రమేష్, పోలీస్, ఆర్టీసీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రాకొండలో పడకేసిన పారిశుధ్యం

**● పట్టించుకోని అధికారులు**



కాలువలో పేరుకుపోయిన మురుగు

దోమ, మేజర్ న్యూస్(ఎప్రిల్ 08)ః దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా త్రవ్విన గుంతను పూడ్చడానికి చర్యలు తీసుకోలేదు. ఒక వైపు గ్రామాలలో ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తెస్తే రెండు రోజులలో పరిష్కారం చేస్తామని హామీ ఇస్తున్నారు కానీ క్షేత్ర స్థాయిలో గ్రామ పంచాయతీలకు సంభందించిన అధికారులు నిద్రా వస్థలో ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామాలలో నెలకొన్న సమస్యలను మండల అధికారులే పరిష్కరిస్తే గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా పంచాయతీ కార్యదర్శుల తీరు మార్చుకొని సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**చలివేంద్రాన్ని ప్రారంభించిన పేరి రాజేందర్ రెడ్డి**




చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.

యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 08)ః మండల కేంద్రం వేసవిలో దాహం తీర్చేందుకు యాలాల మాజీ సర్పంచ్ కీర్తిశేషులు పేరి నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంతో వారి కుమారుడు పేరి రాజేందర్ రెడ్డి చలివేంద్రం ఏర్పాటు చేసి రాగిజావా ( తైద అంబలి) ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన పేరి రాజేందర్ రెడ్డిని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నాగయ్య ఉపాధ్యక్షులు గోనెగారి చిన్న గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు అశోక్, నాయి ఉపాధ్యక్షులు ఉప్పరి శేఖర్ బుర్నపురి నర్సింలు, శంకారం లాలు,దూస శేఖర్ పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

# మేడ్చల్ జిల్లాలో 12.45 మీటర్లకు

# పడిపోయిన భూగర్భ జలాలు

- ఇంకుడు గుంతలు తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలి
- రైతులు పంట మార్పిడి విధానం అవలంభించాలి
- బోరు బావులకు అనుమతులు తప్పనిసరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ః మేడ్చల్ మల్కాజిరి జిల్లాలో ఈ వేసవిలో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయి. గత సంవత్సరం మార్చిలో 9.50 మిటర్ల లో లభ్యమైన నీరు ఈ సంవత్సరం మార్చి (2024) లో 12.45 మిటర్ల లోతుకు పడిపోవటమే ఇందుకు నిదర్శనం. అనగా, గత ఏడాది తో పోల్చుకుంటే జిల్లా సరాసరి నీటి మట్టం మరో 2.95 మిటర్ల కు పడిపోయినట్లు లెక్క.వర్ష పాతం తగ్గుదల : గత సంవత్సరము మార్చి నెల వరకు జిల్లాలో వర్ష పాతం... సాధారణ వర్ష పాతం కన్నా 48 శాతం ఎక్కువ నమోదు కావటం విశేషం. అదే ఈ సంవత్సరము మార్చి నెల వరకు వర్ష పాతము సాధారణము వర్ష పాతం కన్నా 6 శాతం మాత్రమే ఎక్కువ నమోదు కావడం ఈ సారి భూగర్భ జలాల తగ్గుదలకు కారణమయ్యాయి.

**పంట మార్పిడి అవలంభించాలి....**

**బోరు బావులకు అనుమతులు తీసుకోవాలి : ....రేవతి.**

జిల్లా భూగర్భజల శాఖ అధికారిణి ఈ నేపద్యంలో, జిల్లాలోని రైతన్నలు ప్రతి పంటకు ముందు పంట మార్పిడి అవలంబించాలని, అలాగే బోరు



జిల్లా భుగర్భ జల శాఖ అధికారిణి రేవతి

బావులు వేసుకునే వారు ఇక నుంచి తప్పకుండా అనుమతి తీసుకోవాలని జిల్లా భూగర్భజల శాఖ అధికారిణి రేవతి సూచించారు. వేసవిలో నీటి ఎద్దడిని అధిగమించడానికి అవసరానికి తగ్గట్టుగా నీటిని వాడుకోవాలన్నారు. అలాగే, కొత్తగా ఇళ్లు నిర్మించుకునే వారు విధిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరారు. జీ.వో.ఎం.ఎస్.నెంబర్:15 ప్రకారం, తెలంగాణ రాష్ట్ర భూగర్భ జలాల వెలికితీతను నియంత్రించడానికి, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు లోని మార్గదర్శకాలకు అనుగుణంగా (జూన్, 2023) నోటిఫికేషన్ లో పేర్కొన్న నిబంధన ప్రకారం, నివాస అపార్ట్మెంట్లు, గ్రూప్ హౌసింగ్ సొసైటీలు, వాణిజ్య వినియోగం, పారిశ్రామిక ఎం.ఎస్.ఎం.ఇ మౌలిక సదుపాయాల వినియోగం, మైనింగ్ ప్రాజెక్ట్ లు, ప్యాకేజ్డ్ వాటర్ సప్లయ్, బల్క్ వాటర్ సప్లయ్ వినియోగానికి జిల్లా భూగర్భ జల అధికారి నుంచి ఎన్.ఓ.సి పొందడం తప్పనిసరి అని కూడా రేవతి పేర్కొన్నారు. అదేవిధంగా, బోర్వెల్ డ్రిల్లింగ్ కోసం టి.ఎస్.ఐ .పాస్ వెబ్ పోర్టల్ లో ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. రిగ్గులు అన్ని కూడా భూగర్భజల శాఖ లో రిజిస్టర్ చేసుకుని ఉండాలన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి



అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఎంఈవో రాంరెడ్డికి వినతి పత్రం అందిస్తున్న విద్యార్థి తండ్రి జీ.జగన్‌మోహన్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 8): ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. సోమవారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణానికి చెందిన జీ. జగన్ మోహన్ తదితరులు ఎంఈవో రాంరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రొవిడెన్స్ పాఠశాలలో యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాల ఫీజులో ఎస్సీ మాదిగ కులానికి ప్రభుత్వం కల్పించిన 40 శాతం రాయితీని ఇవ్వడం లేదన్నారు. అదేం తమకు తెలియదని, ఫీజు మొత్తం చెల్లించాల్సిందేనంటూ వత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవని, ఫీజులు మాత్రం చెల్లించాల్సిందేనంటూ ఇబ్బందులకు గురి చేయడం ఏంటనీ ప్రశ్నించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుంది

**● మోసపూరిత పాలన కొన్నాళ్లే ఉంటుంది**

**● 13న ఛలో చేవెళ్ల సభను జయప్రదం చేద్దాం**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న శ్రీశైల్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ః ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేతగాని అడ్డమైన హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుంది అని బీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు ఆరోపించారు. ఈ మేరకు తాండూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో సోమవారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీకి చెందిన రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి,మాజీ లైబ్రరీ ఛైర్మెన్ రాజు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పై మండిపడ్డారు.ఎన్నికల ముందు అమలు కానీ ఎన్నో పథకాలను ప్రకటించి ఇప్పుడు అమలు చేయడం లేదని వారు విమర్శించారు.రాష్ట్రంలో ఎక్కడ చూసిన తరచుగా అందాకారం నెలకొంటుంది అని, త్రాగునీరు లేక రైతులు, ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని వారు అన్నారు.ఆరు గ్యారంటీ లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులు దాటినా ఏమి చేయడం లేదని వారు మండిపడ్డారు. ఎక్కడ చూసినా ఇప్పుడు ప్రజలు కేసీఆర్ ను తలచుకుంటున్నారని వారు తెలిపారు. తాండూరులో కూడా రోహిత్ రెడ్డిని దూరం చేసుకునందుకు ఇప్పుడు ప్రజలు బాధ పడుతున్నారని వారు అన్నారు.

ఈ నెల 13వ తేదీన చేవెళ్ల లో పెద్ద సభ నిర్వహిస్తున్నట్లు ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ సీఎం కేసీఆర్ హాజరు అవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సభకు తాండూరు నియోజకవర్గం నుంచి 25 వేళా మందిని తరలించాలని నిర్ణయించినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు అప్పు,నర్సిరెడ్డి, వీరేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,నర్సింహులు,శ్రీనివస్ చారి,వెంకట్ రెడ్డి,పాండురంగ రెడ్డి,తిమ్మాయిపల్లి కృష్ణ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 8): వేసవిలో ఉష్ణోగ్రత తీవ్రత పెరుగుదల దృష్ట్యా పారిశుద్ధ్య కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డితో కలిసి ఇంజాపూర్ లోని ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తుర్కయంజాలు మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రజలంతా పరిశుభ్రతతో పాటు అభివృద్ధికి సహకరించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతిరోజు చెత్త సేకరణ 100% జరగాలని, అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా ప్రతి ఒక్కరు జూట్ బ్యాగులను ఉపయోగించాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరించే ఆటోలోనే తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు గా ఇవ్వాలని, ప్రజలు ఎవ్వరు కూడ చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయకూడదన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైపులా పొదలను తొలగించుట, గుంతలను పూడ్చుట, రోడ్లను చదును చేయుట ప్లాస్టిక్ సేకరణ, రోడ్లను శుభ్ర పరుచుట, కాలనీల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయుట, దోమ లార్వ ను నియంత్రించే రసాయనలను పిచికారి చేయుట వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నాగేష్, ఇ.ఇ హరీష్, శ్రీనివాస్, జవాన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పూజలు చేసిన కాంగ్రెస్ యూత్ సభ్యులు



మహేశ్వరం, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 8): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు గెలిచి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని బుధవారం మండల కేంద్రంలోని శ్రీశివగంగ ఆలయంలో మహేశ్వరం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రాజు గొల్లరి , మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఇమ్మిడి ప్రవీణ్ పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్, చంద్రమోహన్, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాగాళ్ళతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08) : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎస్ఐ ఎ. శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలలో భాగంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బెట్టింగ్ ఫ్రాడ్, సెక్స్ టార్షన్, లోన్ ఆప్ల గురించి ప్రజలకు వివరించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ సైబర్ నేరాగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని, లోన్, లాటరి పేరుతో వచ్చే మెసేజ్‌లు కానీ, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి ఆశపడి మోసపోకండి అని, ఒకవేళ ఏదైనా సైబర్ మోసానికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తక్షణమే కాల్ చేయాలని సూచించారు. ప్రస్తుత కాలంలో ప్రతీ ఒక్కరికి స్మార్ట్ఫోన్లు కనీస అవసరాలయ్యాయి. బ్యాంకు ఖాతాలతో ఫోన్ నంబర్లు అనుసంధానం కావడంతో యాప్‌లు డౌన్లోడ్ చేసుకుని చాలామంది నగదు రహిత లావాదేవీల విషయం తెలుసుకునే సరికి ఖాతాల్లో సొమ్ము ఖాళీ కావడంతో బాధితులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆయన తెలిపారు.



ప్రస్తుత రోజుల్లో సైబర్ మోసాలు బాగా పెరిగాయి, వీటి నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని ఎస్సై శ్రీకాంత్ మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో



మహేశ్వరం, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 8): జాతీయ ఉపాధి హామి పనులను బుధవారం గాంగారం గ్రామ పంచాయితీలో జరుగుతున్న పనులను మహేశ్వరం ఎంపీడీవో శైలజ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పని చేసే ప్రతి ఒక్కరి 300 రూపాయల పడేల పని చేయాలని తెలిపారు. అనంతరం డంపింగ్ యార్డు, వైకుంఠధామల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో రవీందర్‌రెడ్డి, ఏపివోపంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత దంత పరీక్షల శిబిరం




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 8 )ఆమనగల్లు పట్టణంలోని ఆమనగల్లు గ్రామర్ హై స్కూల్ లో సోమవారం ప్రముఖ జే.జే హోలిస్టిక్ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. దంత వైద్య నిపుణురాలు డాక్టర్ స్నేహలత రెడ్డి విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్నవారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే దంత సంరక్షణ కోసం పాటించవలసిన పద్ధతులను ఆమె విద్యార్థులకు వివరించారు. అంతకుముందు భగవద్గీత విశిష్టతను వ్యక్తిత్వ వికాస నైపుణ్యం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జగదాంబ పిరమిడ్ వ్యవస్థాపక ధ్యాన గురువు జ్యోతి రెడ్డి, వైద్యులు భాస్కర్ పాఠశాల యాజమాన్యం బికుమాండ్ల ప్రదీప్ కుమార్, అవ్వారి శివలింగం, కొట్ల వెంకటేష్, ఆమనగంటి సంజీవ్ కుమార్, శైలజ శివకుమార్, శశికిరణ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలి

- ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల అంజయ్య



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 08): ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ మేరకు కూలీల సమస్యలు పరిష్కరించాలని యాచారం ఎంపీడీవోకు నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ... గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీల సమస్యలు పరిష్కరించే మార్గంలో ఈజీఎస్ అధికారులు స్పందించాలని ఎంపీడీవో కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ వృష్ణ. సీనియర్ నాయకులు ఎం రాములు. మండల్ నాయకులు మండల్ నాయకులు బెల్లీ ఇందరమ్మ. ఈ జంగయ్య జి యాదయ్య ఐద్వా మండల కార్యదర్శి మస్క అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఫిలిం ఛాంబర్ ఉగాది పురస్కారం అందుకున్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08) : సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు నిత్యం సేవలందించేవారికి ప్రతి సంవత్సరము ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్‌వారు ఉగాది పురస్కారాల్లో భాగంగా సామాజిక సేవా పురస్కారము అందజేయడం జరుగుతుంది. సోమవారం విజయవాడలో ఏపి ఫిలిం చాంబర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాలో భాగంగా సామాజిక సేవ విభాగంలో కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌కు ప్రముఖ నిర్మాత ఏపీ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ఏఎం రత్నం పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఫిలిం చాంబర్ అధ్యక్షులు ఏఎం రత్నం శ్రీనివాస్‌యాదవ్‌ను శాలువాతో సన్మానించి ఉగాది పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిలిం ఛాంబర్ కార్యదర్శి మోహన్ గౌడ్, ఇంజమూరి మధు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ మేయర్‌కు విన్నవించిన కార్పొరేటర్ ఆసియాఖాజా



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14 వ వార్డు పీరంచెరువు, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలలో నీటి ఎద్దడి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఆసియా ఖాజా డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు మర్యాదపూర్వకంగా కలిసి డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికంగా రోజురోజుకు నీటి నిల్వలు తరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ మేయర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# భూ కబ్జాదారుడిని పార్టీలో చేర్చుకోవడం సరికాదు

### చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ట ఆంజనేయులు గౌడ్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 08):రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర జరిపి చెప్పుతో కొట్టిన వ్యక్తిని కాంగ్రెస్ లో ఎలా చేర్చుకుంటారని చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ట ఆంజనేయులు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చౌదరిగూడ మక్తలోని తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ కబ్జాలు, అత్యాయత్నాలు, అవినీతిపరుడైన బైరు రాములును పార్టీలో చేర్చుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి వ్యక్తిని పార్టీలో చేర్చుకోవడం ద్వారా ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని, గ్రామంలో ఓట్లు అభ్యర్థించే పరిస్థితి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. చేరికల కమిటీలోని వేముల మహేష్ గౌడ్, అబ్బసాని యాదగిరి యాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పార్టీ ప్రతిష్టను దిగజాసే విధంగా వ్యవహరిస్తున్నారని గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఉన్న తనను గాని ఇతర సీనియర్ నాయకులను ఏమాత్రం సంప్రదించకుండా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర జరిపి చెప్పుతో కొట్టిన బైరు రాములు గౌడ్ దంపతులను పార్టీలోకి చేర్చుకోవడం తగదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సర్పంచ్ గా పనిచేసిన బైరు రమాదేవి రాములు గౌడ్ దంపతులు నాడు ప్రతిపక్షంలో ఉన్న తమపై అడ్డగోలు కేసులు పెట్టి వేధించారని, కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి వీరు తీవ్రంగా పనిచేశారని తమ అవినీతిని కొనసాగించేందుకు అధికార పార్టీని ఎంచుకున్నట్లుగా కనిపిస్తుంద న్నారు. కాంగ్రెస్ బి ఫాంపై గెలుపొందిన ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి పార్టీ కష్టకాలంలో వదిలి అధికార పార్టీలోకి చేరాడని ఇప్పుడు ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో తిరిగి కాంగ్రెస్ లో చేరడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా చేరికల కమిటీ సభ్యులు మంచి చెడులను ఆలోచించి భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు నాగేష్ గౌడ్, బోజిరెడ్డి, వినోద్ కుమార్, నర్సింగ్ రావు, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు

### తుంకుంట మున్సిపల్ కమిషనర్.. వెంకట్ గోపాల్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08): తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తుంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. కమీషనర్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ కార్యాలయంలో మంచినీటి వ్యవస్థ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పురపాలక సంఘం కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీటి విషయంపై కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్. 9912140798. కె శ్రీకాంత్ ను ప్రతీక అధికారిగా నియమించామని అన్నారు.ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పురపాలక సంఘం హెచ్ఎం డబ్ల్యూ ఎస్, ఎస్ బి వారిచే సంయుక్తంగా కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించినచో తక్షణమే మంచినీటి సరఫరా అందిస్తామన్నారు. వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉంటున్నాయి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోపురపాలక సంఘ ఇంజనీరింగ్ అధికారులు జి. సునిత, డివై ఈఈ, మున్సిపల్ మేనజర్ శ్రవణ్ కుమార్, పి. భాస్కర్, ఆర్వో. ఏ. శ్రీనివాస్, మేనేజర్ హెచ్ఎమ్డబ్ల్యూఎస్, ఎస్ బి, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

# శంకర్ దాదాగా తయారైన యాలాల్ ఎస్ఐ శంకర్

- ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి
- ఎస్పికి పిర్యాదు చేసిన బాధితులు



ఎస్ఐపై మండి పడుతున్నా బాధితులు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ః వికారాబాద్ జిల్లా తాండూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని యాలల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ శంకర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ ఐ శంకర్ చేతుల్లో దెబ్బలు తిన్న బాధితులు సోమవారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో పిర్యాదు చేశారు. బాధితులు పలు దళిత సంఘాలు, ప్రజా సంఘాల అధ్వర్యంలో పిర్యాదు చేశారు. యలలమండలం నగసమందర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త భీమప్ప కు మరో వ్యక్తికి కొన్ని రోజుల క్రితం చిన్న పాటి గొడవ జరిగింది. అదే విషయం గురించి ఎస్ ఐ శంకర్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి కొందరి ముందు కావాలని తీవ్ర బూతు పదాలతో తిడుతూ తీవ్రంగా కొట్టారు. కొందరి బ్రోకర్ రాజకీయ నాయకుల మెప్పు కోసం తనను ఎస్ఐ కొట్టాడు అని బాధితుడు పిర్యాదు చేశాడు. బాధితుని కి అండగా పలు దళిత సంఘాలు, ప్రజా సంఘాల నేతలు శ్రీనివాస్, చంద్రయ్య, బగ్గప్ప,వెంకటయ్య, అంజీలయ్య, తదితరులు ఉన్నారు ఇదిలా ఉండగా యాలల్ ఎస్ఐ శంకర్ అరాచకాలు,దౌర్జన్యాలు ,చేయడంలో ముందు ఉన్నాడని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి కొందరి రాజకీయ నాయకుల మెప్పు కోసం తమ బాధ్యతను మరచి ప్రవర్తించడం మంచిది కాదు ఈయనపై ఎన్నో ఆరోపణలు ఉన్నా ఉన్నతాధికారులు ఎందుకు నోరు మెదపడం లేదు అని పలువురు అంటున్నారు.

# తాండూరుకు చేరుకున్న ఈవీఎం యంత్రాలు

### స్ట్రాంగ్ రూమ్ లోకి చేరవేత




తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ః పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన ఈవిఎం యంత్రాలు సోమవారం నాడు తాండూరుకు చేరుకున్నాయి. ఈ యంత్రాలను తాండూరు పట్టణంలోని సెయింట్ మర్ఫ్ స్కూల్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లోకి తరలించారు.తాండూరు సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నేతల సమక్షంలో స్ట్రాంగ్ రూంలో యంత్రాలను బద్రపరిచారు. ఈవీఎం యంత్రాలు మరియు రిసర్వ్ ఈవిఎం యంత్రాలు మొత్తం బియూస్-346,సీయూస్-346,వివిపట్స్-387 యంత్రాలను స్ట్రాంగ్ రూమ్ లో బద్రపరిచారు. పోలీసు బందోబస్తు మధ్యలో ఈ యంత్రాలను ఇక్కడ తీలుకొచ్చారు.ఇందుకు సంబంధించి సూచలనలు,సలహాలను సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ వివరించారు. పోలీసులు,పార మిలిటరీ బృందం ఆధ్వర్యంలో తగిన రక్షణ కల్పించి సీసీ కెమెరాల నిఘాలో ఈ యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.

# మున్సిపల్ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

- నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(ఏప్రిల్,08):శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మున్సిపల్ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాదంతా మున్సిపల్ ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, ప్రతి ఒక్కరూ సుఖః సంతోషాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆయన అభిలాషించారు.

# పోచారం మున్సిపల్ ప్రజలకు చైర్మన్ కొండల్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు



ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 08):పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మున్సిపల్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ క్రోధి నామ సంవత్సరం అందరి జీవితాల్లో ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఈ క్రోధి నామ సంవత్సరంలో అన్ని శుభాలు సంతోషాలు కలగాలని కోరుకున్నారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని కొండల్ రెడ్డి ఆకాంక్షించారు.

# పంచముఖ్ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః కార్వాన్ జియాగూడలోగల హనుమాన్ మఠ్‌లో శనివారం పంచముఖి హనుమాన్ సేవా దళ్ జియాగూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బజరంగ్ సేనా అధ్యక్షులు పాల్గొని మఠంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్‌జీ మహరాజ్ ప్రత్యేకంగా ఆయనను ఆశీర్వదించగా,నిర్వాహకులు మహేందర్ గుల్లపల్లి ఆయనను శాలువాకప్పి ఘనంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు సూర్య శుక్లా, రామేశ్వర్ మిశ్రా, పవన్ గౌర్,సర్దార్ గుర్‌మీత్‌సింగ్,రాహుల్,విజయ్‌కుమార్, జస్వంత్,వెంకట్, పవన్ ఇండోరియా, పురుషోత్తం,పూజారి శంకర్‌జీ,దీపక్,నరేష్ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డిని సత్కరించిన సంఘ సేవకుడు రిథేష్ జాగిర్దార్

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః రాబోవు లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గం లోక్‌సభ ఎన్నికల అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేపథ్యంలో సంఘ సేవకులు రిథేష్ జాగిర్దార్,దినేష్ గోసర్‌లు ప్రత్యేకంగా కేంద్ర మంత్రి సతీమణి జి. కావ్యరెడ్డి కాచిగూడలోని శ్రీరామ ఏన్‌క్లేవ్ అపార్టుమెంట్‌కు ఎన్నికల ప్రచారం నిమిత్తం విచ్చేసిన సంధర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు.

# క్యాపిటల్ పార్కులో థీమ్‌తో ఎఫ్‌కేఫ్ అండ్ బార్ ప్రారంభం

హైదరాబాద్,మేజర్ న్యూస్: మాదాపూర్ లోని క్యాపిటల్ పార్కులో అత్యాధునిక థీమ్ తో ఎఫ్ కేఫ్ అండ్ బార్ శనివారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ కేఫ్ అండ్ బార్ యొక్క గ్రాండ్ లాంచ్తో కేఫ్ లైఫ్ అండ్ బార్ ఎంటర్టైన్మెంట్ యొక్క కొత్త తరుణాన్నికి వేదికను ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషిస్తున్నాం అని ఎఫ్ కేఫ్ అండ్ బార్ నిర్వహకులు రవి కిరణ్ తెలిపారు.హైదరాబాద్ లో మొట్టమొదటి సారి వినూత్న కాన్సెప్ట్ తో ఉంది,మంచి అనుభూతిలో మునిగి పోయేలా చేస్తుంది. ఎఫ్ కేఫ్ ఎక్కువగా ఇష్ట పడేవారికి మంచి అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం. ఇక్కడ ప్రపంచ స్థాయి ఆతిథ్యంతో కొత్త కొత్త థీమ్స్ తో వినూత్న ఏర్పాటు చేశాం అన్నారు. ఎఫ్ కేఫ్ అండ్ బార్ హైదరాబాద్ యొక్క కేఫ్ లైఫ్ వారికి మ్యూజిక్ తో పాటు మంచి ఫుడ్,పల్సేటింగ్ బీట్లు, రుచికరమైన పానీయాలు అద్భుతమైన వంటకాలను అందిస్తుంది. ఈ వేదిక పార్టీ ఔత్సాహికులు సెలబ్రిటీలకు మంచి పార్టీ ప్లేస్ అని తెలిపారు..ఈ గ్రాండ్ లాంచ్ కార్యక్రమంలో బిగ్ బాస్ సన్నీ, అర్జున్, మెహబాబ్,.అశ్వని, తనీష్, నవీన్, మహేష్, సినీ తారలు పాల్గొన్నారు. ఎఫ్ కేఫ్ అండ్ బార్ అత్యాధునిక థీమ్ ను కలిగి ఉంది, ఇందులో కైనెటిక్ లైట్లు, అతిపెద్ద లాంజ్, విశాలమైన స్థలం ఉన్నాయి, ఇక్కడ విద్యుదీకరణ లీనమయ్యే వాతావరణాన్ని సృష్టిస్తాయి.

# ఉపాధి హామీ పనులు గ్రామస్తులకు ఉపయోగకరంగా ఉండాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్08):జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులు గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడు తూ.....ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులలో కూలీల సంఖ్య ను పెంచుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని, గ్రామ పంచాయ తి పనుల లో లేబర్ సమీకరణ చేస్తూ పద్ధతి ప్రకారం పనులు చేపడితే అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చని అన్నారు. గ్రామా స్థాయిలో ఉండే అధికారులు ఎక్కువ మంది లేబర్‌ను సమీకరించి బాగా పని చేసే వారిని పెట్టి అనుకున్న లక్ష్యం ప్రకారం పనులు జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. లేబర్ పనిచేసే చోట త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలన్నారు.రైతులను, గ్రామ ప్రజలను సమన్వయ పరుచుకుంటూ గ్రామానికి ఉపయోగపడే పనులు జరిగేటట్లు చూడాలన్నారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో లేబర్ ఉదయమే వెళ్లి 11.30 గంటల వరకు ఇంటికి తిరిగి వెళ్ళే విధంగా అధికారులు మానిటరిం గ్ చేయాలన్నారు.లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉన్న గ్రామాలలో ఎన్ఆర్ఇజిఎస్ పనులు ఎక్కువ మంది లేబర్ ను పెట్టి పనులు చేయించాలన్నారు. లేబర్ తక్కువ ఉన్న గ్రామాలపై దృష్టి పెట్టి గ్రూప్ ఏర్పాటు చేసి లేబర్ సమావేశాలు నిర్వహించి అంచనా ప్రకారం ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి గ్రామానికి ఉపయోగపడే పనులను పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్సు లో డిఆర్డిఎ శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఎంపిడిఓలు, ఏపిఓలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రావడంతోనే కరువు వచ్చింది

## ● బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08) : కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలను నమ్మి మోసపోయిన తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తొందరగా అర్థమయ్యి భ్రమలు తొలగిపోయాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతు కొట్లాడి తెలంగాణను తెచ్చిన కేసీఆర్ సారధ్యంలో పల్లెలు, పట్నాలు శరవేగంగా అభివృా ఎద్ధి చెందడమే కాక ప్రజలు సుభిక్షంగా జీవించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ రావడంతోనే కరువు వచ్చిందని ప్రజలకు తిరిగి అవస్థలు మొదలయ్యాయని అన్నారు. ఆరు గ్యారంటీల పేరిట ఇచ్చిన 13 హామీలతో పాటు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 420 హామీలను కాంగ్రెస్ పార్టీ అటకెక్కించిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు. మహిళలకు నెలకు రూ. 2500, రైతుబంధు రూ. 15 వేలు, యువతకు రెండు లక్షల ఉద్యోగాలు, రూ. 400 నిరుద్యోగ భృాఎతి, ఆసరా పెన్షన్ రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు, ఉద్యోగులకు నాలుగు డీఏలు, కౌలు రైతులకు రూ. 15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు తదితర హామీలను వందరోజుల్లోగా అమలు చేస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు దాటవేత ధోరణి అవలంబిస్తున్నదని మండిపడ్డారు. కరెంట్ కోతలు, త్రాగునీటి ఇబ్బందులు అభివృాఎద్ధి పనులు పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు. 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ను ప్రారంభించి నట్లు చెబుతున్న ఎవరికి లద్ధి చేకూరలేదని కాలయాపన పనులు తప్పుడు ప్రచారాలకే కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితమైందని ఆయన ఎద్దేవా చేశారు. కేసిఆర్ ప్రభుత్వాన్ని కాదనుకుని తప్పు చేసామనే భావన ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తున్నదని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ముకుమ్మడిగా మద్దతు తెలిపేందుకు ప్రజలు సమయత్తమయ్యారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రకాల్చి వాత పెట్టనున్నారని, అబద్ధాలతో ఎల్లకాలం కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేయలేదని అన్నారు. భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ విజయం కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని, దానికోసం ఈనెల 12 న విస్తృాఎతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ పి.కృాఎపేష్, జెడ్పీటీసీ చిన్నోల జంగమ్మ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, చిలుకల బుగ్గరాములు, కర్నాటి రమేష్ గౌడ్, చీరాల రమేష్, మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకట్ రెడ్డి, కొప్పు జంగయ్య, పాశం దామోదర్, ప్రధాన కార్యదర్శులు భాషా, భాస్కర్ రెడ్డి, వేణుగోపాల్ రావు, బహదూర్, నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దూప దీప నైవేద్య అర్చకుల సమస్యలను పరిష్కరించాలని సీఎంకు వినతి



సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న దూప దీప నైవేద్య అర్చక సంఘం నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 8): దూప దీప నైవేద్య అర్చకుల సమస్యలను పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు లోకూర్తి జయతీర్ధచారి, అర్చకులు సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కొడంగల్‌లోని తన నివాసంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన సీఎం రేవంత్‌రెడ్డిని వారు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి దృష్టి సారిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా క్రోధినామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ నాయకులు శ్రీరాంరెడ్డి, దూప దీప నైవేద్య అర్చక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలపై శ్రద్ద వహించాలి

## ● డీఆర్‌డీవో ఏపీడీ శైలజ ● జైత్వారంలో ఉపాధి పనులు, నర్సరీని పరిశీలించిన ఏపీడీ



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 08): విపరీతమైన ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పని వద్ద కనీస సౌకర్యాలు టెంటట్లు, త్రాగేనీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్‌లు అందుబాటులో ఉండే విధంగా శ్రద్ధ వహించాలని డీఆర్‌డీవో ఏపీడీ శైలజ ఆదేశించారు. సోమవారం కందుకూరు మండలం జైత్వారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను అకస్మిక తనిఖీ నిర్వహించారు. కూలీలకు కనీస వేతనం 300 రూపాయలు పెరిగిందని, దానికి తగ్గట్టుగా కొలతల ప్రకారం పనిచేయాలని కూలీలకు తెలిపారు.అనంతరం నర్సరీని పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరుపడుతుండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, ఏపీవో రవిందర్‌రెడ్డి, టీఏలు రవికుమార్, తిరుపతిరావు, ఫీల్డ్ అస్టిస్టెంట్ పాల్గొన్నారు.




# జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## ● జిల్లా ప్రజలు ఉగాది పండుగను సుఖసంతోషలతో జరుపుకోవాలి ● జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఏఫ్రిల్08)ఃజిల్లా ప్రజలకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలాషించారు.ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

## ● మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08)ః జిల్లా ప్రజలకు మేడ్చల్ కలెక్టర్ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం లో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహలతో జరుపుకోవాలని అభిలషించారు. ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్నివర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

# జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఏఫ్రిల్08)ఃజిల్లాలోని ప్రజలందరికీ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి శ్రీ క్రోధినామ ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడు తూ.....ఉగాది పండగను ప్రజలు ఆనందం గా ఉత్సాహంగా జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం అందరికీ కొత్త ఉత్తేజాన్ని ఉల్లాసాన్ని ఉజ్వల భవిష్యత్తును అందించా లని తె లిపారు.శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పండుగ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు శాంతి శ్రేయస్సు సామరస్యం సంతోషాన్ని కలిగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునట్లు తెలిపారు.

# ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్08): కోట్లాదిమంది తెలుగు ప్రజలందరికీ మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రీక్రోధినామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,నూతన సంవత్సరం అందరి జీవితాల్లో నూతన వెలుగులు ప్రసాదించాలని ఈ సందర్భంగా సబిత రెడ్డి కోరుకున్నారు.షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం, పంచాంగ శ్రవణం,వసంత కోయిల గానంతోపాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది అని అన్నారు.ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితం కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచనతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ కోట్లాదిమంది తెలుగు ప్రజలందరికి శ్రీక్రోధి నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.